

## పెండింగ్ వేతనాలు ఇప్పించాలని ఎమ్మెల్యేకి వినతి పత్రం

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జనవరి 26 2024 (వాయిస్ టుడే) : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆర్పి లకు 2023 జూన్ నుండి సెప్టెంబర్ వరకు నెలకు 4000 రూపాయల చొప్పున, 2023 అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు 6000 రూపాయల చొప్పున పెండింగ్ వేతనాలు ఇప్పించి ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేత, మున్సిపల్ కమిషనర్ లకు ఆర్పీలు వినతి పత్రం అందజేశారు.



## ఉన్నత చదువు కోసం ఆర్థిక సాయం అందజేసిన జెడ్పీటీసీ

నర్సాపూర్ శివ్వంపేట జనవరి 26 వాయిస్ టుడే : మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన సారా వరలక్ష్మి కుమారుడు నరేందర్ గౌడ్ ఉన్నత చదువుల కొరకు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యులు, జడ్పీటీసీ పబ్బా మహేశ్ గుప్తాను శుక్రవారం అభ్యర్థించగా ఆయన వెంటనే స్పందించి, తన పక్కనే ఉన్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే, చిలుముల మదన్ రెడ్డి ల చేతుల మీదగా 10 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని నరేందర్ గౌడ్ తల్లి వరలక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, జడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, పెద్దగొట్టిముక్ల ఉప సర్పంచ్ నవీన్, సీనియర్ నాయకులు గూడూర్ యాదా గౌడ్, చింతస్వామి, బాసంపల్లి పోచగౌడ్, శేఖర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ రచించిన రాజ్యాంగ రక్షకుడు మోడీ

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జనవరి 26 2024 (వాయిస్ టుడే) : భిన్నత్వంలో ఏకత్వం ఉన్న భారత దేశానికి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం గురించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రక్షిస్తూ, దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, బిజెపి నియోజకవర్గ ఇంఛార్జి కొయ్యల ఏమాజి అన్నారు. ఈ రోజు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో ఏమాజి జెండా ఆవిష్కరించి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా మోడీ అన్ని వర్గాల ప్రజల హక్కులను కాపాడుతున్నారని తెలిపారు. అనంతరం వివిధ వార్డుల్లో జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కోడి రమేష్, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, సీనియర్ నాయకులు అజ్మీరా శ్రీనివాస్, స్వామీ, రాములు, ఆకుల శంకర్, శ్రావణ్ కుమార్, శ్రీనివాస్, మల్లేష్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం

**– రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరాలి**

**– జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక కృషి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు..**

కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 26 ( వాయిస్ టుడే ) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధి నా ప్రధాన లక్ష్యమని, రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరాలని మద్నూర్ మండల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే మద్నూర్ మండల కేంద్రంలో కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం తాహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన గణతంత్ర దినోత్సవం వేడుకల సభలో పాల్గొన్నారు. మండల కేంద్రంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థుల ఆటపాటలను తిలకించారు. విద్యార్థినీ విద్యార్థుల ఆటపాట ఎమ్మెల్యేను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ జుక్కల్ అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. మండలం ప్రత్యేకంగా అభివృద్ధి చెందడానికి ప్రత్యేక కృషి చేస్తానని ప్రజల సహకారం అవసరమని తెలిపారు. మొట్టమొదటిసారిగా కౌలాస్ కిల కోట పైన జాతీయ పథకాన్ని ఆవిష్కరించడం ఎమ్మెల్యే కృషికి ప్రతి ఒక్కరు అభినందించారు తాసిల్దార్ కార్యాలయం ఎదుట జరిగిన గణతంత్ర వేడుకల కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు ఆయా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజా శ్రేయస్సు కోసమే పని చేయాలి

### నియోజకవర్గానికి నిధులు ఆపిన పాపం కాంగ్రెస్ దే

### ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నర్సాపూర్ శివ్వంపేట జనవరి 26 వాయిస్ టుడే : ఏ ప్రభుత్వమైనా ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రజా శ్రేయస్సు కోసమే పనిచేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో సుమారు 80 లక్షల రూపాయలతో జరిగిన వివిధ అభివృద్ధి పనులకు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ సాన్వి రమాకాంత్ రెడ్డిలతో కలిసి ఆమె శుక్రవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. మనం ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నామని, ప్రజా సమస్యలు తీర్చడానికి ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామన్నారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కొత్తపేటకు 40 ఇండ్లను మంజూరు చేస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని సునీతా లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. డిసెంబర్ 9 తర్వాత రైతు భరోసా వేస్తామని, రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, ధాన్యానికి 500 బోనాస్ ఇస్తామని, పెన్షన్లను 2 వేల నుంచి 4 వేలకు పెంచుతామని ప్రజలను మభ్యపెట్టి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని సునీతా లక్ష్మారెడ్డి విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడానికి కాంగ్రెస్ కాంకణం కట్టుకుందని, వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని కుంటి సాకులు చెప్తున్నారని ఆమె దుయ్యబట్టారు. మార్చి 3 నాటికి వంద రోజులు పూర్తి అవుతుందని ఆ తర్వాత ఎంపీ ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని ఆమె పేర్కొన్నారు. రాబోయే ఏ ఎన్నికల్లో అయినా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఎంపీలుగా, జెడ్పిటిసిలుగా, ఎంపీపీలుగా, ఎంపీటీసీలుగా, సర్పంచులుగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె వివరించారు. కొత్తపేట గ్రామంలో క్రీడా ప్రాంగణం, బీసీ కమ్యూనిటీ హాల్, ఇండ్లు, మినీ ఫంక్షన్ ఏర్పాటుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఎస్డిఎఫ్ నిధులు రాగానే పనులు మొదలు పెట్టుకుందామని తెలిపారు. ఆ తర్వాత మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కొత్తపేట గ్రామంలో అనేక రంగాలలో అభివృద్ధి పనులు జరిగాయని ఆయన గుర్తు చేశారు. సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, పల్లె ప్రగతి ద్వారా గ్రామాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడం జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో నర్సాపూర్ నియోజకవర్గానికి 4 వేల ఇండ్ల ను మంజూరు చేసుకున్నామని, 350 కోట్లతో అనేక రకాల అభివృద్ధి పనులకు మంజూరు తెచ్చుకున్న తర్వాత ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్క కలంపోటుతో అన్ని పనులు ఆపివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 150 కోట్లతో గతంలోనే మంజీర మీద 14 చెక్ డ్యాములు, హల్దీ మీద చెక్ డ్యామ్ లను నిర్మించుకున్నామన్నారు. అనంతరం వాలీబాల్, క్రికెట్, ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు వైస్ ఎంపీపీ రేవా రమాకాంత్ రెడ్డి సొంత డబ్బులను నగదు ప్రోత్సాహకంగా అదేవిధంగా విజేత జట్లకు మెడల్స్, కప్స్ అందజేశారు. చివరగా ఐదు సంవత్సరాల పదవి కాలాన్ని పూర్తి చేసుకున్న కొత్తపేట గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి లు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీటీసీ పబ్బా మహేశ్ గుప్తా, జిల్లా పరిషత్ కోప్షన్ సభ్యులు మన్సూర్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు రేవా రమాకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, స్థానిక సొసైటీ చైర్మన్ చింతల వెంకట్ రాం రెడ్డి, సొసైటీ డైరెక్టర్ గూడూరు యాదగౌడ్, సర్పంచ్ లు సాన్వి రమకాంత్ రెడ్డి, బాలమణి నరేందర్, ఎంపీటీసీ లు దశరథ, ఇందిరా శ్రీనివాస్, పార్టీ యూత్ విభాగం మండల అధ్యక్షులు తాటి పవన్ గుప్తా, సీనియర్ నాయకులు పిల్లుట్ల నరసింహారెడ్డి, తొంట వెంకటేష్, మర్రి మహేందర్ రెడ్డి, సారా శేఖర్ గౌడ్ లతో పాటుగా గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మున్నూరు కాపులం ఐక్యంగా మెలుగుదాం

కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 26 ( వాయిస్ టుడే ) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం లోని గణతంత్ర వేడుకల్లో అధ్యక్షులు డాక్టర్. బండివార్ విజయ్, మద్నూర్ మున్నూరు కాపులం ఐక్యంగా మెలుగుదాం అభివృద్ధి పథంలో ముందుకు సాగుదాం అంటూ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ విజయ్ తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘ భావన ఆవరణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్నూరు కాపులం ఐక్యంగా మెలగవలసిన అవసరం ఎంతైనా ఉందని, అభివృద్ధి కోసం ముందుకు సాగుదాం, అని రాజకీయంగా, ఉద్యోగ పరంగా, హక్కుల సాధనకు పోరాడుదాం అని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో మున్నూరు కాపు సంఘం పాలకవర్గం పాల్గొన్నారు.

## పుల్కల్ సొసైటీ అధ్యక్షున్ని సన్మానించిన యువ నాయకులు



కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 26 ( వాయిస్ టుడే ) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండలం లోని పుల్కల్ నూతన సొసైటీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ని యువ నాయకుడు ఆకుల అనిల్ మర్యాదపూర్వక కలిసి శాలువాతో సన్మానించారు. సొసైటీ అభివృద్ధి కొరకు కృషి చేయాలని ఆయనను కోరారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఉపదాసిల్దార్ సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం



పుల్కల్ మండల కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉప తాసిల్దార్ మన్నే కిరణ్ కుమార్ ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవటం చాలా సంతోషంగా ఉంది అన్నారు నేను ఇంకా ఉత్సాహంగా మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఆఫీసుకు వచ్చిన వారు ఏ ఇబ్బందులు పడకుండా తొందరగా పని చేసి పంపిస్తాను రెవెన్యూ లో ఎలాంటి సమస్యలను ఉన్న రైతులకు ఇబ్బందులు జరగకుండా చూస్తానని తెలిపారు

## తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**జాతీయ జెండా ఎగురవేసిన తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్.చ**

**భారతదేశంలో రిపబ్లిక్ డే ఒక ప్రధాన జాతీయ వేడుక.**

**ప్రపంచంలోనే అతిపెద్ద సువిశాలమైన రాజ్యాంగం భారత రాజ్యాంగం.**



తిరుమలాయపాలెం,వాయిస్ టుడే,జనవరి 26.: తిరుమలాయపాలెం మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి తహసిల్దార్ పిల్లి రాంప్రసాద్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రపంచంలోనే అతిపెద్ద సువిశాలమైన రాజ్యాంగం భారత రాజ్యాంగం అని ఆయన అన్నారు.భారతదేశంలో రిపబ్లిక్ డే ఒక ప్రధాన జాతీయ వేడుకని, ఇది భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును సూచిస్తుందన్నారు,దేశం పూర్తిగా స్వయం ప్రతిపత్తి కలిగిన గణతంత్ర రాజ్యంగా అవతరించింది ఇదే రోజున అని ఆయన అన్నారు.జనవరి 26, 1950న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని. ఇది ఒక పెద్ద అడుగు ఎందుకంటే భారతదేశం ఇప్పుడు బ్రిటీష్ చట్టాల ద్వారా కాకుండా భారతీయులచే రూపొందించబడిన నియమాలచే పరిపాలించబడే దేశం అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గణతంత్ర దినోత్సవం ఎంతో ప్రాముఖ్యత కలిగినదని ఎందుకంటే ఇది భారతదేశం నిజంగా తన స్వంత చట్టాలు,ప్రభుత్వంపై పూర్తి నియంత్రణను పొందిన క్షణాన్ని సూచిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండలం ఎంపీపీ బోడ మంగీలాల్, తిరుమలాయపాలెం సర్పంచ్ కొండాబాల వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసిల్దార్ నరసింహారావు,మండల వ్యవసాయ అధికారి ఎన్ సీతారామరెడ్డి,ఏ ఎస్ ఓ మధు, ఆర్ఐ లు వీరయ్య,ఎన్ లహరి,సీనియర్ పౌర సహాయ సమాచార అధికారి ఏ లక్ష్మణ్,ఎస్ కే సాదిక్,జూనియర్ అసిస్టెంట్స్ జాన్సీ, ఎస్.కె అజీజ్,రాధిక,జోత్స్న ,ప్రభాషిణి,రెవిన్యూ సిబ్బంది, అనిల్,వెంకట్,నగేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాందాపూర్ లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) బిబిపేట మండలం మాందాపూర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామచావిడి వద్ద 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అంకనగరి శ్రీనివాస్ గౌడ్, రంజిత్ రెడ్డి, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతే దేశానికి వెన్నుముక



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా: జడ్చర్ల లో డాక్టర్ బి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 75వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అప్పియ చిన్నమ్మ మాట్లాడుతూ దేశానికి యువత వెన్నెముక వంటి వారని, వారి నడవడిక దేశస్థాయిని నిర్ణయిస్తుందని తెలిపారు. ఎన్ సి సి లెఫ్టినెంట్ ఆఫీసర్ యాదయ్య ఆధ్వర్యంలో కాడేట్స్ అద్భుతమైన పరేడ్ నిర్వహించారు. ఎన్ సి సి వాలంటీర్స్ ర్యాలీ నిర్వహించారు. ఇంచార్జ్ ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు జరిగాయి .కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, అధ్యాపక అధ్యాపకేతర బృందం పతాకావిష్కరణలో పాల్గొన్నారు.